నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
29 జులై 2025

ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు

సత్య నగర్,విజయపురి కాలనీలో అభివృద్ధి పనులకు 40 లక్షలు

కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,జులై29,(నినాదం): ఉప్పల్ డివిజన్ కాలనీల అభివృద్ధి కోసం డివిజన్ కార్పొరేటర్ రజత పరమేశ్వర్ రెడ్డి భారీగా నిధులు తెస్తున్నారు. ఉప్పల్ డివిజన్‌లోని సత్యానగర్ ,విజయపురి కాలనీ కమ్యూనిటీ హాల్ కోసం 40 లక్షల నిధులను మంజూరైనట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.డివిజన్‌కు భారీగా నిధులను తెస్తున్న ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజత పరమేశ్వర్‌రెడ్డి కి స్థానిక నాయకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు లింగ రెడ్డి, ,ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, తుమ్మల దేవి రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి, సల్ల ప్రభాకర్ రెడ్డి,నత్తల మహేందర్ రెడ్డి, రాజీ రెడ్డి,రాములు,నాగార్జున రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,వెంకటేష్ యాదవ్, గౌవర్ధన్,మోహన్,ప్రవీణ్ కుమార్,మాధవ్ రెడ్డి,సుబ్బారావు,దివాకర్ రెడ్డి,మస్తాన్ రెడ్డి,నరేందర్ రెడ్డి,రాజు,నర్సీ రెడ్డి,భిక్షం రెడ్డి, రాజేందర్,మహేందర్ రెడ్డి,జితేందర్ రెడ్డి,లక్ష్మీకాంత్ రెడ్డి పెసర్కాయల నర్సీ రెడ్డి ,సత్యనగర్ కాలనీ అధ్యక్షులు విజయ్ కుమార్,అశోక్ గుప్తా, కుశంగళ సతీష్,కాసజు సత్యనారాయణ,కరుణాకర్, కృష్ణ మోహన్, రజినీకాంత్, కృష్ణ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీత్లా భవాని వేడుకల్లో
మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్

మహేశ్వరం, జులై 28 (నినాదం న్యూస్): కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలంలోని నార్లకుంట తండాలో సీత్లా భవాని వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం వేడుకలకు ముఖ్య అతిథిగా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్‌నాయక్ హాజరై మాట్లాడారు.. బంజారా సంస్కృతి చరిత్రలు సాంప్రదాయాలకు ప్రపంచ దేశానికే ఆదర్శంగా నిలవాలని అన్నారు. బంజారా జాతికి గుర్తింపుకు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలన్నారు. బంజారాలు పాడిపంటలు మంచిగా పండాలని సీత్లా భావాన్ని కొలుస్తారని తెలిపారు. బంజారాల సంప్రదాయాన్ని భవిష్యత్తు తరాలకు అందించాలని సూచించారు. అమ్మవారి ఆశీర్వాదంతో దినదిన అభివృద్ధి చెందాలన్నారు. స్థానిక భక్తులు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజా దేవా మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ నాయకులు హానియా రామచందర్ యాదయ్య హరికిషన్ బిచ్చ మహేష్ నల్రాజ్ రమేష్ రవి యాదయ్య భాస్కర్ శీను వినోద్ గణేష్ రమేష్ హరి రూప్ సింగ్ శ్రీను యువకులు నాయకులు తండ పెద్దలు అభిమానులు కార్యకర్తలు మహిళలు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి వర్ధంతి

మహేశ్వరం జులై 28(నినాదం న్యూస్): మాజీ కేంద్ర మంత్రి, స్వర్గీయ సూదిని జైపాల్‌రెడ్డి వర్ధంతి వేడుకలు సందర్భంగా కొట్రా చౌరస్తాలోని జైపాల్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ నాయకులతో హాజరయ్యారు.కార్యక్రమంలో కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి, వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతీలాల్ నాయక్, తాలుకా కిసాన్‌సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గిరిజన నాయకులు శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్, ముదిగొండ రమేష్, కాడురాం నాయక్, చంద్ నాయక్, వెంకటయ్య,బ్రహ్మచారి,తదితరులు పాల్గొన్నారు.

జైపాల్ రెడ్డి వర్ధంతి

మహేశ్వరం, జులై 28 (నినాదం న్యూస్): హైదరాబాద్ జిల్లా స్వర్గీయ ఎస్ జైపాల్ రెడ్డి ఆరో వర్ధంతి పురస్కరించుకొని నక్లెస్ రోడ్‌లోని సమాధిని సందర్శించి వారికి ఘన నివాళులర్పించారు. మాజీ మంత్రి మాజీ ఎంపీ ధారావత్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ... ఎస్ జైపాల్ రెడ్డిని స్మరించుకుంటూ వారితో ఉన్న అనుభవాలను గుర్తు చేస్తూ జైపాల్ రెడ్డి చాలా అనుభవజ్ఞులైన రాజకీ య నాయకులు పాలమూరు ముద్దుబిడ్డ నిజాయితీ పరుడు నిజ్జాసప రుడైన నాయకుడు ఉత్తమ పార్లమెంట్ అవార్డు గ్రహీత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక నిధులు మంజూరు చేయడం హైద రాబాద్ విజయవాడ జాతీయ రహదారి నాలుగో లైన్ విస్తరణకు నిధులు మంజూరు చేసే ఆయన హయాంలోని అభివృద్ధి చెందే నన్నారు. తెలంగాణ ఏర్పాటులో రేపాల్ రెడ్డి పాత్ర అమోఘం అంతే కాకుండా 1972 అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ ఒప్పించి లంబాడా గిరిజనులకు ఎస్టీగా చేర్చి రిజర్వేషన్ కల్పించారంటూ వారు మాకు సహకరించడం వలనే ఈరోజు గిరిజనులుగా మేము రిజర్వేషన్లను అనుభవిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం భారత్ గౌర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్, జాతీయ అధ్యక్షులు డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్ మాట్లాడుతూ.. జైపాల్ రెడ్డి మా నాన్న గారిలో మంచి అనుభవం ఉండేది అన్నారు. అదే స్ఫూర్తితో నేను సమాజ సేవను కొనసాగిస్తున్న అన్నారు. జైపాల్ రెడ్డి లాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం భారత రాజకీయాలలో ఒక గొప్ప నాయకు డని నాయకుడు కున్న కోల్పో కోల్పోయాని అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్న హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ పిల్లల కు రామంతపూర్, బేగంపేట వారికి హాస్టల్ మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జైపాల్ రెడ్డికి జోహార్లు అర్పిస్తూ నివాళులు వారి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి తెలి య జేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అభిమానులు పెద్దలు కార్యకర్తలు మహిళలు కుటుంబ సభ్యులు స్నేహితులు బంధువులు మిత్రులు తదితరులు పాల్గొన్నారు

కుటుంబ కలహాలతో యువకుడి ఆత్మహత్య

చేవెళ్ల జులై 28(నినాదం): చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండలంలోని పర్వేద గ్రామానికి చెందిన చాకలి వెంకటేష్ తండ్రి బుచ్చయ్య (24) ఆదివారం రాత్రి 9 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరు లేని సమయం ఉరేసుకున్నారు. కుటుంబ కలహాల కారణంగా మనస్తాపానికి గురి చెందిన వెంకటేష్ ఉరివేసుకొని చనిపోయినట్లు గుడుంబా శంకర్ పులుసు తెలిపారు. విషయమై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

మాజీ కేటీఆర్‌కు ప్రత్యేక అభినందనలు

మహేశ్వరం, జులై 28 (నినాదం న్యూస్): మాజీ మంత్రి కేటీఆర్ ని కలిసిన రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి హైదరాబాదులోని నందినగర్ కాలనీలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలి

నూతనకల్ జూలై 28 (నినాదం) : ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలపై కొనసాగిస్తున్న హత్యకాండను వెంటనే నిలిపేయాలని ఆదివాసీల హక్కుల పోరాట సంఘీభావ వేదిక జిల్లా కన్వీనర్ భద్రయ్య,సుధాకర్ రెడ్డి పలువురు వ్యక్తులు డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మహోయిస్టు పార్టీ నేతలతో బేషరతుగా శాంతి చర్చలు జరిపి అడవుల్లో ఆదివాసీలకు జీవించే హక్కును పునరుద్ధించాలన్నారు. సమాజంలో శాంతిని కాపాడి ప్రజల రాజ్యాంగపరమైన హక్కులను రక్షించాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని వారు పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులను కాపాడాలని కగార్ నిలిపివేయాలని ఆగస్టు 2న మండల కేంద్రం సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరిగే సదస్సు కరపత్రం ఆవిష్కరించారు. ఈనాటి కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగయ్య, సీపీఎం,సీపీఐ మండల కార్యదర్శులు శంకర్ రెడ్డి, ప్రభాకర్, నాయకులు మాధవ రెడ్డి, దేశోజుమధు, నాగరాజు, వేంకట్ రెడ్డి ,వెంకటేశ్వర్లు, రామన్న, తిరుమలేష్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ముల్కనూర్ డెయిరీ 23వ వార్షిక మహాసభ

134 కోట్ల వ్యాపారం
సభ్యులకు 4 కోట్ల బోనస్

డెయిరీ జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి

భీమాదేవరపల్లి జూలై 28 (నినాదం న్యూస్) హనుమకొండ జిల్లా భీమాదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ మహిళా డెయిరీ 23వ వార్షిక మహాసభలు సోమవారం డెయిరీ కార్యాల యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ మహాసభలో డెయిరీ అభివృద్ధి, ఆర్థిక స్థితి, భవిష్యత్తు ప్రణాళికలు, సభ్యులకు ప్రయోజనాల పెంపు తదితర అంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించారు.

ఆర్థిక లెక్కల వివరాలు

డెయిరీ జనరల్ మేనేజర్ మార్పాటి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఫైనాన్స్ ఇంచార్జ్ మద్ది అజయ్ 2024 ఏప్రిల్ 1 నుండి 2025 మార్చి 31 వరకు ఆస్తి%-%బాధ్యతల పట్టిక, లాభనష్టాల ఖాతా, జమలు-చెల్లింపుల వివరాలను సభలో ప్రవేశపెట్టారు. సభ్యులు అడిగిన వివిధ ఆర్థిక, పాలనా సంబంధిత ప్రశ్నలకు మేనేజరీ సమగ్రంగా స్పందించారు.

వెటర్నరీ సేవలపై చర్చ

సభలో పలువురు సభ్యులు పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి తగ్గుదలపై తమ సమస్యలు వ్యక్తం చేయగా, వెటర్నరీ విభాగం వారు గ్రామాల్లో సేవల విస్తరణ, సకాలంలో వైద్యం అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. "ప్రతి గ్రామంలో వెటర్నరీ బాధ్యత వహించే వ్యక్తిని నియమించాలన్నది మా లక్ష్యం." అని అన్నారు.

పాడి పాల వెనుక ఆదాయ వెలుగు మహిళల విజయయాత్ర

ముల్కనూర్ సహకార సొసైటీ చైర్మన్ అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ "డెయిరీ ప్రారంభంలో మహిళలతో నిర్వహణ సాధ్యమవుతుందా అన్న అనుమానాలు ఉన్నా, వారి పట్టుదలతో ఈ రోజు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే స్థాయికి చేరుకోవడం గర్వకారణం." అని అన్నారు. వ్యవసాయం, వ్యవసాయేతర ఆదాయ మార్గంగా డెయిరీ వ్యవస్థ స్థిరంగా నిలిచిందని, 20,000 మందికి పైగా కుటుంబాలకు ఆదాయం అందుతోందని తెలిపారు. అత్యధిక పాలు సరఫరా చేసిన సభ్యులు, సంఘాల అధ్యక్షులు ఘనంగా సన్మానితులయ్యారు.

సంఘ వ్యాపార లాభం

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మొత్తం సంఘాలు 134.64 కోట్ల వ్యాపారం చేయగా మొత్తం వ్యాపారంలో మిగులు 0.99 శాతం వచ్చింది. గత సంవత్సరం సంఘాలు మొత్తం 112.84 కోట్ల వ్యాపారం చేయగా, మొత్తం వ్యాపారంలో మిగులు 0.97 వచ్చింది.

పాలకవర్గం తీర్మానాలు

ఈ మహాసభలో పాలకవర్గం పలు తీర్మానాలను ప్రవేశపెట్టింది. దహన సహాయం ?5,000 నుండి ?7,500, సాధారణ మరణ బీమా ?25,000 నుండి ?35,000, ప్రమాద బీమా ?50,000 నుండి ?75,000 వరకు పెంచారు. ఈ తీర్మానాలు సభ్యుల మద్దతుతో ఆమోదించారు.ఉత్తమ సంఘాల నిర్వహణ,అధిక పాలు సేకరణ,వివిధ కేటగిరీల లో సంఘాధ్యక్షురాలు లను సన్మానించారు.

బ్యాంక్ ప్రతినిధుల భాగస్వామ్యం

ముల్కనూర్ మహిళా డెయిరీకి ఆర్థిక లావాదేవీలను ఎస్బిఐ, కెనరా బ్యాంకులు అందిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ, కెనరా బ్యాంక్ మేనేజర్లు, డెయిరీ పాలకవర్గ సభ్యులు, అనేక గ్రామాల మహిళా సభ్యులు పాల్గొన్నారు.

రోస్టర్ పాయింట్లను సవరించాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మహేష్

రంగారెడ్డి/చేవెళ్ల 28(నినాదం): ఎస్సీ వర్గీకరణలో రోస్టర్ పాయింట్లోకి టైం లో మాలలకు అన్యాయం జరుగుతుందని, రోస్టర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని రంగారెడ్డి జిల్లా మహానాడు అధ్యక్షులు బేగరి మహేష్ అన్నారు. సోమవారం మాల మహానాడు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్‌కి ఎస్సీ వర్గీకరణ, రోస్టర్ పాయింట్ల కేటాయింపులో మాలలకు జరిగిన అన్యాయంపై వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన సూచనలను పట్టించుకోకుండా 2011 జనాభా లెక్కల తీసుకోవడం తో పాటు సరైన ఎంపరికల్ డేటా తీసుకోకుండా జస్టిస్ షమీం అక్తర్ ఇచ్చిన తప్పుడు నివేదిక ఆధారంగా , ఎస్సీలను కులాలవారీగా వర్గీకరించి మాలలతో పాటు మరో 25 అనుబంధ కులాలను గ్రూప్ 3లో చేర్చి 5శాతం రిజర్వేషన్ కల్పించడం జరిగింది. ఈ 5శాతం కూడా విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ అందకుండా రోస్టర్ విధానాన్ని రూపొందించినారు.

ఈ అసంపూర్ణ రోస్టర్ విధానం ద్వారా మాల మాల అనుబంధ కులాలుగా ఉన్న గ్రూప్ 3 వారికి తీవ్ర అన్యాయం జరుగుతుంది అన్నారు. ఉదాహరణకు మొన్న జరిగిన శాతవాహన యూనివర్సిటీ ఇచ్చిన నోటిఫికేషన్‌లో ఎస్సీలకు మొత్తంపోస్టులు 06 కేటాయించగా మొత్తం 15%గా ఉన్న రిజర్వేషన్ల ఐదు శాతం ఉన్న మాల, మాల అనుబంధ కులాలకు రెండు పోస్టులు కేటాయించవలసిందిగా ఉన్న ఒక్క పోస్టు కూడా కేటాయించబడలేదంటే ఈ రోస్టర్ విధానం లోబోస్టింగా ఉందని అర్థమవుతుంది అన్నారు.రోస్టర్ పాయింట్ల విధానాన్ని సవరించాలని విన్నవించుకుంటున్నాం. రోస్టర్ పాయింట్లు సవరించే వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు నిలిపివేయాలనిఅన్నారు.అదేవిధంగా దళితుల జనాభా దామాషా ప్రకారం 18 శాతానికి రిజర్వేషన్ పెంచాలని డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయస్తం పథకాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో మాల మహానాడు షాద్ నగర్ డివిజన్ ఉపాధ్యక్షులు సున్నపు నరసింహ, విద్యార్థి విభాగం డివిజన్ నాయకులు కబ్బిరి మల్లేష్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షులు శేఖర్, షాద్నగర్ పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఆర్పీఎస్ సన్నాహక సదస్సుకు తరలి రండి

-ఆగష్టు2 న కొడంగల్ లో సమావేశం

-మందకృష్ణ మాదిగ రాక

కొడంగల్, జులై 28 (నినాదం): ఆగష్టు 2న కొడంగల్‌లో జరిగే ఎంఆర్పిఎస్ సన్నాహక సమావేశానికి నియోజకవర్గ పరిధిలోని వికలాంగులు, చేయూత పెన్షన్ దారులు అధికంగా తరలి రావాలని ఎంఆర్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం కొడంగల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఈకార్యక్రమానికి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ రానున్నా రని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన పింఛను పెంపు అమలు కు నోచకోకపోవడం పై ఆయన ప్రసంగించనున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, విహెచ్ పిఎస్ జాతీయ కోర్ కమిటీ ఛైర్మన్ కొల్లి నాగేశ్వరరావు, అందే రాంబాబు, భీమ్ రాజు, మున్నంగి నాగరాజు, గట్టగల్ల ప్రశాంత్, ఆనంద్ మాదిగ, మల్కన్న మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

కుటుంబాలకు సమస్య పరిష్కరించాలని వినతి

72 కుటుంబాలకు పట్టాలు ఇవ్వండి
కరెంట్ మంచినీళ్లు సౌకర్యాలు
వెంటనే కల్పించండి

సిపిఎం పార్టీ జంగం మెట్ డివిజన్
కార్యదర్శి ఏ. కృష్ణ నాయక్

మహేశ్వరం, జులై 28 (నినాదం న్యూస్) హైదరాబాద్ ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 72 కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్ తో పాటు వెంటనే మంచి నీళ్లు కరెంటు సౌకర్యాలు కల్పించాలని హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ వినతి పత్రాన్ని అందజేశారు. సోమవారం ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ మాట్లాడుతూ..... గత పది బండ్లగూడ మండలం జంగంమేట్ డివిజన్ ఎం సి హెచ్ క్వార్టర్స్ 252 ఇండ్లు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించారు పూర్తయి దాదాపు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు స్థలాలు కేటాయించిన 72 కుటుంబాలకు పట్ట సర్టిఫికెట్లు ఇవ్వకుండా సంవత్సరాల నుంచి కాలయాపన చేస్తున్నారు గతంలో కలెక్టర్ ఉన్న అనుదీప్ గారు పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ మధ్యకాలంలో కలెక్టర్ మారుతున్నారు కానీ ఈ 72 కుటుంబాల సమస్య పరిష్కారం చేయలేకపోతున్నారు కనీసం ఇప్పటికైనా 72 కుటుంబాలకు పట్టా సర్టిఫికెట్ తో పాటు మంచినీళ్లు కరెంటు సౌకర్యాలు కల్పించాలని 72 కుటుంబాలకు కరెంటు కలెక్షన్ కట్ చేస్తూ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఈ సమస్యపై హైదరాబాద్ జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. వారు త్వరలోనే సమస్యను పరిష్కారం చేస్తామన్నట్లుగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు శ్రీను శేఖర్ సంగీత పార్వతమ్మ రేణుక సుశీల అక్రూబాయి తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఏఎల్ కాలనీ "2" లో
అనుమతి లేకుండా అదనపు అంతస్తుల నిర్మాణాలు

బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టిన సెట్ బ్యాక్ వదలని వైనం.

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.

చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు

కుత్బుల్లాపూర్, జూలై 28 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్, గాజులరామారం డివిజన్ లో అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించడంలో ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గాజుల రామారం డివిజన్ కాలనీ "2" గాజులరామారం రోడ్డు సీఎంఆర్ పాఠశాల వెనుక వైపున ఎటువంటి సెట్ బ్యాక్ కూడా వదలకుండా, మున్సిపల్ అనుమతుల కన్నా మించి అధిక అంతస్తులు నిర్మిస్తూ ప్రభుత్వాదాయానికి గండి కొడుతున్నారు. డివిజన్ పరిధిలో ఎన్నో బహుల అంతస్తుల భవనాలు ప్రభుత్వ అనుమతులకు మించి అదనపు అంతస్తులు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మిన్న కుండడంలో రహ స్యం ఏమిటి అని అధికారుల తీరును తప్పుపడుతున్నారు. హెచ్ ఏఎల్ కాలనీ"2"లో సీఎంఆర్ హైస్కూల్ వెనకాల జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాలపై స్థానికులు, అసోసియేషన్ సభ్యులు ఎన్ని పర్యాయాలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.సోమవారం గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో నిర్వహించినప్రజావాణిలో అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు కలిసి వెళ్లి సెట్ బ్యాక్ లేకుండా, అదనపు అంత స్తులతో అక్రమ నిర్మాణాలుజరుగుతున్న ఈనిర్మాణాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్

అధికారుల ఉదాసీన వైఖరిపై దర్యాప్తు చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యా దులో వివరించారు. అదనపు అంతస్తుల నిర్మాణానికి మున్సిపల్ అధికారుల ద్వారా పూర్తి స్థాయిలో అనుమతులు తీసుకుంటే ప్రభుత్వానికి ఎంతగానో ఆదాయం సమకూడుతుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు సిబ్బంది దృష్టికి తెచ్చారు.

సిపిఐ జిల్లా మహాసభను
విజయవంతం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభులింగం

చేవెళ్ల జులై 28(నినాదం): సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభు లింగం అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల కౌన్సిల్ సమావేశం మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం హాజరై మాట్లాడుతూ ఆగస్టు రెండవ తేదీన మొయినాబాద్ మండల కేంద్రంలోని అంజనాదేవి గార్డెన్లో జరిగే భారత కమ్యూనిస్టు పార్టీ 17వ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ మహాసభ 400 మంది డెలిగేషన్ తో జరుగుతుందని ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు గారు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకటరెడ్డి గారు హాజరవుతున్నారని ఈ మహాసభలో నూతన కౌన్సిల్ కార్యవర్గము నూతన కార్యదర్శిని ఎన్నుకోవడం జరుగుతుందని అదేవిధంగా భవిష్యత్తులో పార్టీ నిర్మాణం ప్రజా సంఘాల నిర్మాణము పార్టీని బలోపేతం చేయడం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ దిశగా నిర్ణయాలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బి సుభాన్ రెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షుడుఎండి మక్బూల్ డాక్టర్ షౌరీలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల వడ్ల మంజుల మీనాక్షి లలిత పోచయ్య ఒగ్గు సత్యనారాయణ మల్లయ్య పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

భర్తను చంపాలని భార్య జ్యోతి ప్లాన్

బెడిసి కొట్టి ప్రాణాలతో బయటపడ్డ భర్త రాందాస్

బాచుపల్లి పియస్లో భర్త రాందాస్ పిర్యాదు.

కుత్బుల్లాపూర్, జులై 28 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని భర్త అడ్డును తొలగించుకొనుటకు నలుగురు వ్యక్తులతో కలిసి హత్య చేయుటకు చేసిన కుట్ర నుండి భర్త ప్రాణాలతో బయటపడిన సంఘటన చోటు చేసుకున్నది. బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా పెద్దగూడెం తండాకు చెందిన నానావత్ రాందాస్, జ్యోతి దంపతులు బాచుపల్లి పియస్ పరిధి రాజీవ్ గృహకల్పలో ఇద్దరు పిల్లలతో నివాస ముంటున్నారు. కుటుంబ కలహాలతో గత మూడు సంవత్సరాలుగా భార్యాభర్తలు దూరంగా ఉంటున్నారు. పెద్దమనుషుల జోక్యంతో రెండు నెలలుగా కలసి ఉంటూ ప్రగతినగర్ లో రోట్టెలు అమ్ముకుంటూ జీవిస్తున్నారు. రాందాస్ భార్య జ్యోతి పరాయి వ్యక్తి మోజులో పడి అక్రమ సంబంధం కొనసాగిస్తుంది. ఈ క్రమంలో తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త రాందాస్ ను అడ్డు తొలగించుకోవాలని జ్యోతి నిర్ణయించుకున్నది. నలుగురు యువకులతో కలిసి రాందాస్ భార్య జ్యోతి తన భర్తను చంపాలని ప్లాన్ చేసింది. ముందే వేసుకున్న పథకం ప్రకారం రాందాస్ ను మద్యం తాగుదామని పిలిచిన ముగ్గురు 3 వ్యక్తులు మందు తాగించి బౌరంపేట్ సమీపంలో బీర్ సీసాలతో దాడి చేశారు. బీరు సీసాలతో దాడి చేసి తీవ్రంగా కొట్టడంతో రాందాస్ అపస్మారక స్థితిలో పడి

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, తెలంగాణ
29 జులై 2025

కాలేయ వాపు వ్యాధిపై అవగాహన

డాక్టర్ వి.నరేష్

హుజూర్ నగర్ జూలై 28 (నినాదం): గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో హెపటైటిస్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ వి.నరేష్ మాట్లాడుతూ హెపటైటిస్ వ్యాధిని కాలేయ వాపు వ్యాధి అని కూడా అంటారన్నారు. ఈ వ్యాధి గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా ఈ వ్యాధి కలుషిత నీరు కలుషిత ఆహారం వలన వస్తుందన్నారు మరియు కొన్ని రకాల వైరస్ ల వలన కూడా ఈ వ్యాధి వ్యాపిస్తుందని అన్నారు. సాధారణంగా హెపటైటిస్ A,B , C వంటి వైరల్ హెపటైటిస్‌ల గురించి మనం వింటుంటాం. ఇవి మన కాలేయానికి నష్టం కలిగించి దీర్ఘకాలికంగా వ్యాధులకు దారి తీస్తాయన్నారు. జ్వరం, వికారం, వాంతులు, మూ త్రం పసుపు రంగులోకి మారటం, పొత్తికడుపునొప్పి లాంటి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే హాస్పిటల్‌కు వచ్చి పరీక్షలు చేయించుకోవాల న్నారు. హెపటైటిస్ వ్యాధికి సంబంధించి పుట్టిన వెంటనే చిన్న పిల్ల లకు వ్యాధి నిరోధక టీకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు చిన్న పిల్లలకు టీకాలు వేయించాలన్నారు. ప్రతి ఒక్కరు నీటిని వేడి చేసి చల్లార్చి తీసుకోవాలన్నారు. ఆహారం విషయంలో కూడా శుభ్రత పాటించాలన్నారు. బయట లభించే ఆహార పదార్థాలను తీసుకోకపోవడం మంచిదన్నారు. ఇంట్లోనే వేడి వేడి ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. మంచి పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు చేతుల శుభ్రత పాటించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీ.హెచ్.ఎన్ శారద ,సూపర్వైజర్స్ అంజయ్య గౌడ్ ,వెంకటరమణ ఎం ఎల్ హెచ్ పి లు అశోక్ ,సాయి కుమార్ ఎల్లి ఉపేందర్ స్టాఫ్ నర్స్ యశోద, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఏ. ఎన్. ఎం లు సరస్వతి ,కవిత, విజయ ,రాజకుమారీ, అంజలి, అరుణ,సైదమ్మ గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ లో స్పాట్ అడ్మిషన్స్

హుజూర్ నగర్,జూలై 28(నినాదం): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గడ్డిపల్లి పీఎం శ్రీ మోడల్ స్కూల్ లో 2025- 26 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి,ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్స్ దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా జె.ప్రసన్న కుమారి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతి బాలురకు హాస్టల్ వసతి,ఇంటర్మీడియట్ విద్యార్థులకు డేస్కాలర్ సీట్లు ఉన్నాయని అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం
టీవీవీపీ కమిషనర్ అజయ్ కుమార్

మంచిర్యాల ప్రతినిధి, జూలై 28 (నినాదం): సీజన్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వైద్య విధాన పరిషత్తు కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని సందర్శించారు. ఆసుపత్రిలో రికార్డులు పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. ఆసుపత్రులలో మందుల కొరత లేకుండా అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజలకు అవగాహన కల్పించడంతో డెంగ్యూ వ్యాధి గత ఏడాది కంటే తక్కువ శాతం నమోదు అయిందని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులకు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.

చూసేందుకే..
తాగేందుకు కాదు

మంచిర్యాల ప్రతినిధి, జూలై 28(నినాదం): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులకు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు. గొంతు తడుపుకోవాలంటే తాగునీరు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. రోగులు, వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో గతంలోఏర్పాటు చేసిన తాగు నీటి కూలర్లు అలంకారప్రాయంగా మారాయి. జిల్లా నలు మూలల నుంచి వచ్చే రోగులకు, ప్రజలకు తాగునీరు అందించడానికి వీటిని కొనుగోలు చేశారు.. ప్రజల సౌకర్యార్థం అందుబాటు లోకి తెచ్చారు. గత కొన్ని రోజులుగా కొత్త వృథాగా ఉంచారు. తాగునీటి కోసం ఆస్పత్రి మొత్తం తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులు బంధువులు తాగునీటి కోసం డబ్బులు వెచ్చించాల్సిన పరిస్థితి.అందుబా టులోకి తెస్తే రోగులకు, ప్రజలతాగునీటి అవసరాలు తీరతాయి. రాష్ట్ర వైద్య విధాన పరిషత్తు కమిషనర్ డాక్టర్ జె. అజయ్ కుమార్ ఆసుపత్రి తనిఖీ చేయడానికి వచ్చిన కూలర్ మాత్రం మరమ్మత్తులు చేయించకపోవడం చర్చనీయాంశంగా మారింది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో
బీజేపీ సత్తాచాటాలి

నూతనకల్ జూలై 28(నినాదం) : గ్రామాలలో బీజేపీ పార్టీని కార్యవర్గాన్ని ప్రతిష్టాత్మకంగా చేయాలని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని తుంగతుర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ కాపారవి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల కోసం సన్నాహక కార్యశాల నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం కోసం ఎలాంటి వ్యూహాలను అమలు చేయాలో చర్చించడమే ప్రధాన ఏజండగా కార్యశాల నిర్వహించామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ సీట్లను కైవసం చేసుకునే విధంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలన్నారు. ఈనాటి కార్యక్రమంలో సంజీవరెడ్డి, వెంకటమల్లు,వెంకన్న,దశరథ, ముత్తయ్య,ఉప్పలయ్య,హర్షవర్ధన్, వెంకటేశ్వర్లు,బీజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సుల వల్లనే జవహర్‌నగర్‌లో సమృద్ధిగా వర్షాలు
మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

జవహర్ నగర్ జులై 28 (నినాదం): కార్పొరేషన్ పరిధిలో అమ్మవారి ఆశీస్సులు వల్లనే సమృద్ధిగా వర్షాలు పడ్డాయని అమ్మవారి దయ జవహర్ నగర్ ప్రజలందరిపై ఉండాలని ఆ తల్లిని వేడుకున్నానని మేడ్చల్ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. బోనాల సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాపయ్య నగర్ కాలనీలోని పోచమ్మ దేవాలయం సందర్శించి పూజలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో బీ ఆర్ఎస్ హయాంలో ఎనలేని అభివృద్ధి జరిగిందని మేడ్చల్ నియోజకవర్గం మిగతా అన్ని నియోజకవర్గాల కంటే అభివృద్ధిలో ముందంజలో ఉందని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో పేద ప్రజల ఎక్కువగా నివసిస్తున్నారని పేద ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. గ్రామదేవతలు శక్తివంతమైన దేవతలని ఆ తల్లుల అనుగ్రహం ప్రజలందరిపై ఉండి తల్లుల కరుణాకటాక్షాలతో జవహర్ నగర్ పచ్చగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాపయ్య నగర్ కాలనీ ఫౌండర్ పూడూరుచందర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య, బి ఆర్ఎస్ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, నాయకులు రెడ్డి శెట్టి మహేష్ గుప్తా, పాపయ్య నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్ల రమేష్, ఉపాధ్యక్షులు రామాచారి, యాదగిరి, జనరల్ సెక్రటరీ బట్టి కనకయ్య, కోశాధికారి సిహెచ్. కన్నా, జాయింట్ సెక్రెటరీ బలిజ వేంకటేష్, గౌరవ అధ్యక్షులు వి. సోమరాజు, కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందారు .

ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : జగదీశ్వర్ గౌడ్

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : శేరిలింగంపల్లి నియోజక వర్గం అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చే ప్రతి సమస్య ను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్నానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక నియో జకవర్గ ప్రజలు తమ దృష్టికి తీసుకువ చ్చిన సమస్యలను జోనల్ కమిషనర్ హేమంత్‌తో కలిసి చర్చించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ గౌడ్, కిరణ్, సంగమేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్
షోకాజ్ నోటీసులు జారి చేసిన అధికారులు

వనపర్తి ప్రతినిధి, జులై 28 (నినాదం): వనపర్తి జిల్లా కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం కోచింగ్ సెంటర్ ముందు ఎస్ ఎఫ్ఐ, పిడిఎస్యు, గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బైఠాయిం చారు.అనంతరం ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.ఆది, పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి పవన్ కుమార్, గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్య క్షులు శివ నాయక్ మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు వసతులు కల్పిం చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థుల చదువులతో కోచింగ్ సెంటర్లు బిజినెస్ చేస్తున్నాయని, అన్ని తెలిసినా కోచింగ్ సెంటర్ల పై పర్యవేక్షణ లేకుండా విద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. తక్షణమే కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. స్పందించిన మండల విద్యాధికారి మద్దిలేటి కోచింగ్ సెంటర్ ను సందర్శించి రికార్డులను, కోచింగ్ సెంటర్ అనుమతులపై ఆరా తీశారు. అనంతరం జ్ఞాన సరస్వతి కోచింగ్ సెంటర్ యాజమాన్యానికి షో కాస్ నోటీసులను జారీ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ, మహేష్, ప్రవీణ్, పిడిఎస్యు నాయ కులు అనిల్, స్వామి, రాఘవేంద్ర, యశ్వంత్, బంజారా గిరిజన విద్యార్థి సంఘం నాయకులు శివ, చరణ్, రాము, వినోద్ తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో 25 వేల రేషన్ కార్డులు
జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్

ఆసిఫాబాద్, జూలై 28 (నినాదం న్యూస్): జిల్లాలోని మొదటి. రెండు విడతలలో 25 వేల 416 రేషన్ కార్డులు మంజూరైనట్లు జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా మండలాల్లోని రైతు వేధిక. మండల పరిషత్ కార్యాలయాల్లో 28 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు లబ్ధిదారులకు రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. తహసిల్దార్లు రేషన్ కార్డుల పంపిణీకి అవసరమైన ఏర్పాట్లు చేయాలని. ఇందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను భాగ స్వామ్యం చేయాలని తహసీల్దార్లను ఆయన ఆదేశించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

హుజూర్ నగర్ జూలై 28 (నినాదం): తాళం వేసిన ఇంట్లో దొంగతనం చేసిన సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో చోటుచేసుకుంది ఎస్సై రువ్వ కోటేష్ తెలిపిన వివరాల ప్రకారం పాలకవీడు మండల కేంద్రంలోని కర్మేట్ తండా గ్రామానికి చెందిన బాణావత్ వెంకటి తండ్రి రామచంద్ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు లోపలికి చొరబడి ఇంటి తాళం బీరువా తాళం పగలగొట్టి అందులో అందాజ ఆరు తులాల బరువు గల బంగారు వస్తువులు మరియు 90 వేల రూపాయల నగదు అపహరించుకుపోయారు కుటుంబ సభ్యులు వ్యవసాయ పనులు ముగించుకొని మధ్యాహ్నం ఇంటికి చేరుకోవడంతో అసలు విషయం తెలిసింది దీంతో వెంటనే పోలీసులు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సూచించారు విలువైన బంగారు నగలు నగదు ఇంట్లో కాకుండా బ్యాంకు లాఖరులో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మీ - సేవా కేంద్రాలు నిబంధనల ప్రకారం రుసుము వసూలు చేయాలి
ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజ్

ఆసిఫాబాద్, జూలై 28(నినాదం న్యూస్) జిల్లాలోని మీ - సేవ కేంద్రాలలో వివిధ సేవలకు నిర్ణయించిన ప్రకారం వసూలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించి అధిక రుసుము చర్యలు తీసుకోవడం జరుగుతుం దని ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ చాపిడి గౌతమ్ రాజ్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జనకాపూర్‌లో మీ - సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సిటిజన్ చార్టర్, ధ్రువపత్రాల నమోదు రిజిస్టర్ నిర్వ హణ, ఫిర్యాదుల నంబర్ వంటి వివరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ మాట్లాడుతూ మీ - సేవ కేంద్రాలలో ప్రభుత్వ నిర్దేశిత ధరలకు విరుద్ధంగా అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రాల జారిపై నూతన సేవలు అమలులో ఉంటుందందున మీ - సేవా నిర్వాహకులు నిబంధనలను పాటించాలని సూచించారు. ధ్రువపత్రాల జారిపై అధికారులు చేస్తే చర్యలు తీసుకుంటామని, ఎవరైనా అధిక రుసుము వసూలు చేసినట్లయితే ప్రజలు 1100 ఫ్రీ నెంబర్ లో, ఈ సందర్భంగా ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ నంబర్ 7995016036 లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

సమస్యలు పునరావృతం
కాకుండా ప్రత్యేక చర్యలు :
పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : ప్రజా సమస్యలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, స్థానిక సమస్యలపై ఎప్పటికప్పుడు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం చందానగర్ డివిజన్ పరిధిలోని దీప్తి శ్రీ నగర్, శాంతి నగర్ కాలనీల మధ్య గల ఎస్టిపి లైన్ లో తలెత్తిన సమస్య పరిష్కారానికై సూపర్ సక్కర్ యంత్రం తో చేపడుతున్న పునరుద్ధరణ పనులను పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, జలమండలి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీప్తి శ్రీ నగర్, శాంతినగర్ కాలనీల మధ్యగల ఎస్టిపి లైన్‌లో తలెత్తిన సమస్యను సూపర్ సక్కర్ యంత్రం ద్వారా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎస్టిపి లైన్ లో పేరుకుపోయిన చెత్త చెదారంను తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబ ాటులోకి తీసుకువస్తామని తెలియచేసారు. ఎస్టిపి లైన్ సమస్యకు శాశ్వత పరిష్కారం త్వరలోనే చూపుతామని, ఔట్ లెట్ సరిగ్గా లేకపోవడం వలన, కుంచించుకోపోవడం వలన కాలనీలో మురుగు సమస్య తీవ్రమైనదని, ఎస్టిపి ఔట్‌లెట్‌ను సరిచేసి డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని, కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియ చేసారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు ఎస్ టి పి విభా గం జీఎం వాస సత్యనారాయణ, డీజీఎం భార్గవి, మేనేజర్ శిరీష, నాయకులు సందీప్ రెడ్డి, సాదిక్, నరేందర్ బల్లా తదితరులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి
పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : సంఘం అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానని, సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కూడా కలిసికట్టుగా ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి ఆర్యవైశ్య మహాసభ మండల సంఘం తరుపున కొత్తగా కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్న కొండాపూర్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం వివేకానంద నగర్ లోని కార్యాలయంలో పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని కలిశారు. ఈ సందర్భంగా నూత నంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులను గాంధీ శాలువతో సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో మండల సెక్రెటరీ పబ్బ మల్లేష్ గుప్తా, మండల మాజీ అధ్యక్షులు గంప సత్య నారాయణ గుప్త, కొండాపూర్ సంఘం నూతన ప్రెసిడెంట్ కామిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి విశ్వేశ్వరరావు వల్లభు, వైస్ ప్రెసిడెంట్ అర్థం సురేష్, అడిషనల్ సెక్రెటరీ గంప సంతోష్, ఆర్గనైజ్ సెక్రెటరీ ఉప్పగుండ్ల ఆనంద్, జాయింట్ సెక్రెటరీ మిడిదొడ్డి రాజేష్, చింత శ్రీనివాస్, సంఘ సభ్యులు సంపత్ గుప్త, వనమా శ్రీనివాస్ గుప్త, జయకృష్ణ గుప్త, పృథ్వీ గుప్త తదితరులు పాల్గొన్నారు.

ఉరివేసుకుని
యువకుడి ఆత్మహత్య

ఆసిఫాబాద్, జూలై 28(నినాదం న్యూస్): కెరమెరి మండలంలోని దేవుడ్ పల్లి గ్రామానికి చెందిన జాడి నవీన్ 24. ఉరివేసుకుని ఆత్మహ త్యకు పాల్పడ్డాడు.సోమవారం సాయంత్రం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఓ చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. మృతికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మంచిర్యాల ప్రతినిధి, జూలై 28(నినాదం): మధ్యాహ్న భోజన నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శి రాజేశ్వరి, రఫియా పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ ను ముట్టడించి విద్యాశాఖ అధికారి కార్యాలయ సూపరింటెండెంట్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 నెలల పెండింగ్ వేతనాలు, బిల్లులు, 9 నెలల కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని పేర్కొన్నారు. అన్ని పాఠశాలలకు ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అంటున్న ప్రభుత్వం ఆచరణలో విపక్ష చూపుతున్నారు. అవసరమైన గ్యాస్ ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో కొత్త మేనూ తీసుకువచ్చి రెండు రకాల కూరలు పెట్టాలని, సాంబారు, రాగి జావ పోయాలని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. కొత్త మెనూకి అదనంగా బడ్జెట్ కేటాయించి కార్మికుల అదనపు పనికి అదనపు వేతనం చెల్లిస్తేనే నిర్వహణ చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు, పిల్లలకిచ్చే మెనూ చార్జీలు పెంచి అందుకనుగుణంగా బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. పెండింగ్లో ఉన్న బిల్లులు, వేతనాలు విడుదల చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల మినహాయించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, ,గోమాస ప్రకాష్ , దాగం రాజారాం , అంబటి లక్ష్మణ్ , మిడివెల్లి రాజ్ కుమార్, లక్ష్మి ,మదనమ్మ కరీమా సరిత లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.